క్లుప్తంగా

ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ గ్రామ ముదిరాజ్ కులసంఘం అధ్యక్షుడిగా గొడుగు సంజీవరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో సోమవారం ముదిరాజ్ కులసంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సంజీవరాజు, ఉపాధ్యక్షులుగా కాయితాల శ్రీనివాస్, గొడుగు వెంకటయ్య, కాయితాల రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంజీవరాజు మాట్లాడారు.

పెద్దమ్మతల్లి గుడి కమిటీ..

మండలంలోని మీదికొండలో ముదిరాజ్‌ల కులదైవమైన శ్రీపెద్దమ్మతల్లి గుడి నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా చాతరబోయిన మధుసూదన్, ఉపాధ్యక్షులుగా శాగ రాజు కిష్టయ్య, కాయితాల చిరంజీవి, గొడుగు రమాకాంత్, శాగ రమేష్, చాతరబోయిన శ్రీనివాస్, మారబోయిన నర్సయ్య, జంగిటి సాంబరాజు ఎన్నికయ్యారు.

బీరప్ప కమిటీ..



రఘునాథపల్లి: మండలంలోని శ్రీమన్నారాయణపురంలో సోమవారం కురుమ కులస్తులు స్థానిక బీరప్ప గుడి వద్ద సమావేశమై మూడేళ్ల కాలపరిమితితో బీరప్ప నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవునూరి మల్లయ్య, ఉపాధ్యక్షుడు మద్దూరి సురేష్, ప్రధాన కార్యదర్శి మరాటి చంద్రమౌళి, కార్యదర్శి నకీర్త శ్రీనివాస్, కోశాధికారి మద్దూరి చంద్రమౌళి, సలహాదారులు మద్దూరి యాదగిరి, బర్మ ప్రభాకర్, మోటె సిద్దులు, కార్యవర్గ సభ్యులుగా చిన్నం సిద్దులు, మరాటి భాస్కర్, చిన్నం యాకయ్య, మద్దూరి సోమయ్య, నకీర్త రాజు, మద్దూరి వీరస్వామి, మద్దూరి రమేష్, నకీర్త స్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జీపీ సిబ్బంది చేత పారిశుద్ధ్య పనులను చేయించాలని అన్నారు. ముఖ్యంగా ఇళ్లలోని చెత్తను ఆరు బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే జీపీ ట్రాక్టర్లలో వేసేలా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.

విమర్శలు సరికాదు

చిల్పూరు: తాము కార్యకర్తలుగా పార్టీలో పనిచేస్తూ వందల సభ్యత్వాలు చేయిస్తే మెచ్చుకున్న నాయకులు నేడు విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాదం గట్టయ్య అన్నారు. మండల కేంద్రంలో నారగోని పరమేష్ నివాసంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. పార్టీలో కోవర్టులం కాదని.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యకర్తలమని.. ఆరోపణలు మాని పార్టీ కోసం పనిచేయాలని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం అడహక్ కమిటీలను వేశామని లెటర్ ప్యాడ్ లేని వారు వేస్తే చెల్లవని అంటున్నారని, తనకు కిసాన్ సెల్ అధ్యక్షుడిగా గాంధీ భవన్ నుంచి ఇచ్చిన లెటర్ ప్యాడ్ ఉందని గమనించాలన్నారు. మండల అధికార ప్రతినిధి మంతెన లవన్‌కుమార్, బాలరాజు, రాజేశ్వర్, రాజయ్య పాల్గొన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి సుగుణమ్మ, భీమగోని మల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు సింగపురం ఇమ్మానియేల్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశాడు. నాయకులు ఊమ్లానాయక్, రవినాయక్, రాజు, కృష్ణ, తిరుపతి, బాలునాయక్, భిక్షపతి, భాస్కర్, బాబురావు, అరవింద్ ఉన్నారు.

తిమ్మాపూర్‌లో..

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకుడు, ఆర్‌ఎంపీ డాక్టర్ సాంబరాజు రవి గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఏదునూరి మదార్, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోపి ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి రజిత యాకయ్య తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే రవి కుటుంబాన్ని కాంగ్రెస్ నేత బొల్లెపల్లి కృష్ణ పార్టీ బృందంతో కలిసి పరామర్శించారు. సిహెచ్ కృష్ణమూర్తి, సదయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్‌గౌడ్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్, పెండ్లి స్వామి తదితరులు ఉన్నారు.

కవి సమ్మేళనంలో పాల్గొన్న 'శంకరమంచి'

పాలకుర్తి టౌన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ప్రగతి పథం' అనే పద్య కవితను వినిపించారు.

ఉత్సాహంగా 2కే రన్



స్టేషన్‌ఘన్‌పూర్: జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



పాలకుర్తిలో.. ఏసీపీ శ్రీనివాస్‌రావు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో సోమవారం 2కే రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం సమీపాన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.కృష్ణవేణి, ఏసీపీ డి.రఘుచందర్, సీఐలు ఏ.రాఘవేందర్, ఆర్.సంతోష్, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, వినయ్‌కుమార్, జడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, చిల్పూరు దేవస్థాన చైర్మన్ శ్రీధర్‌రావు, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో 2కే రన్‌ను వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. డీఆర్‌డీఓ పీడీ రాంరెడ్డి, పాలకుర్తి సీఐ డి.విశ్వేశ్వర్, బీఆర్‌ఎస్ పాలకుర్తి, దేవరుప్పుల మండల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్,పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్సైలు శ్రీకాంత్, రమేష్‌నాయక్, డేవిడ్, రాజు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

బచ్చన్నపేట: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో డివిజన్ స్థాయిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌లో మండలం నుంచి యువకులు పాల్గొన్నారని చెప్పారు. ఆందులో మండల కేంద్రానికి చెందిన రాయారపు కార్తీక్ మొదటి స్థానంలో, రాగీరు అజయ్, పల్లపు చంద్రకుమార్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విజేతలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిని అందజేసినట్లు తెలిపారు. వైఎస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, కానిస్టేబుళ్లు నర్సిరెడ్డి, అనిల్ కుమార్, జమాలుద్దీన్ పాల్గొన్నారు.



బచ్చన్నపేట: విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న ఎస్సై నవీన్‌కుమార్

ఓటరుగా నమోదు చేసుకోవాలి

బచ్చన్నపేట: 18 సంవత్సరాలు నిండిన వారందరూ తమ పేరును ఓటరుగా నమోదుగా చేసుకోవాలని తహసీల్దార్ గంగా భవాని అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్‌లో బీఎల్‌ఓలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఓటరు లిస్టులో పేర్లను సరిచేసుకోవచ్చన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఎస్ఎస్‌సీ మెమో, ఒక పాస్ ఫొటోను ఆ గ్రామంలోని బీఎల్‌ఓలకు ఇచ్చినచో నూతన ఓటరుగా వారి పేరును నమోదు చేస్తారని.. పలు రకాల సూచనలు తెలిపారు. ఎంఆర్‌ఐ భగత్‌రెడ్డి, ఏఆర్‌ఐ ఆంధ్రయ్య, సూపరెండెంట్ సుమన్, అన్ని గ్రామాల బీఎల్‌ఓలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ గంగాభవాని

ఆన్‌లైన్ క్విజ్‌ను విజయవంతం చేయాలి

జనగామ రూరల్: రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌లో విద్యార్థులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బి.శివరాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన.. రాబోయో ఎన్నికలకు సంఘం క్రియాశీలకంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీల విధివిధానలపై చర్చించారు.

పలువురికి సన్మానం

లింగాలఘణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాహిత్య దినోత్సవంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. కాగా, లింగాలఘణపురం మండలం కొత్తపల్లికి చెందిన జనగామ శంకర్ కవితా గానం చేయగా కలెక్టర్ శివలింగయ్య, జేసీ రోహిత్‌సింగ్, డీపీఆర్‌ఓ రాజేంద్రప్రసాద్ సన్మానించారు.

జిలుకర వెంకన్నకు..

దేవరుప్పుల: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న జిలుకర వెంకన్నకు గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అమెరికా యూనివర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన వెంకన్నను ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. పాండునాయక్, అమరేందర్, పాండు, సంతోషిణి, అశ్విని అంజలి ఉన్నారు.

జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పృథ్వీకి..

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లికి చెందిన రాపోలు పృథ్వి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియామకమైన సందర్భంగా సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య శాలువాతో సత్కరించి అభినందించారు. రామ్మూర్తి, జయరాములు, ఇబ్రహీంపాషా పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన వెలిశాల యాకయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1998–99 పదో తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. సోమవారం రూ. 23 వేల నగదు బాధిత కుటుంబానికి అందజేశారు.

ప్రజాధనం వృథా చేస్తున్న కేసీఆర్



తీగారంలో పర్యటిస్తున్న బొల్లెపల్లి కృష్ణ

జఫర్‌గఢ్: దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని సీఎం కేసీఆర్ వృథా చేస్తున్నారని కాంగ్రెస్ నేత బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అనంతరం మండలంలోని తీగారంలో పార్టీ కార్యకర్తలతో కలిసి కృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. నాయకులు పి సదయ్యగౌడ్, బేతి జైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కలకోట అనిల్‌కుమార్, శ్రీనివాస్, గోపాల్, మల్లేశం, మనోహర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కులవృత్తి సంక్షేమ పథకాల్లో గీతకార్మికులను చేర్చాలి

దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు ప్రవేశపెట్టిన రూ.లక్ష ఆర్థికసాయం పథకంలో గీత కార్మికులను చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) మండల గౌరవ అధ్యక్షుడు పెద్ది శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. నిత్యం ప్రమాదపుటంచుల్లో జీవనోపాధి కోసం పాటుపడే గీత కార్మికులకు ఇప్పటీ వరకూ కేసీఆర్ ప్రభుత్వం ఆచరణాత్మకంగా నిధులు కేటాయించిన దాఖలాలు లేవని విమర్శించారు.

తొలిరోజు విద్యార్థుల హాజరు అంతంతమాత్రమే



కొడకండ్ల: విద్యార్థులను స్వాగతిస్తున్న ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ సిబ్బంది



పాలకుర్తి: వల్మిడిలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

కొడకండ్ల: వేసవి సెలవుల అనంతరం సోమవారం పాఠశాలలు ప్రారంభం కాగా తొలి రోజు విద్యార్థుల అంతంతమాత్రంగానే హాజరయ్యారు. మండలంలో 23 ప్రాథమిక, 7 యూపీఎస్, 4 ఉన్నత పాఠశాలలు, టీఎస్ఆర్ఎస్, మోడల్‌స్కూల్, కస్తూరిబా, జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలుండగా దాదాపు 3వేల మంది విద్యార్థులకు తొలి రోజు 652 మంది మాత్రమే హాజరయ్యారు. మండలకేంద్రంలోని టీఎస్ఆర్ఎస్‌జేసీ పాఠశాల ప్రధాన గేటుకు మామిడి తోరణాలు కట్టి, ముగ్గులతో అలంకరించారు. ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ పసునూరి మధుసూదన్ పాఠ్యాపుస్తకాలను పంపిణీ చేశారు. మండల నోడల్ ఆఫీసర్ గ్రేస్‌కేజీయారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలోని అన్ని పాఠశాలలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే 100 శాతం హాజరయ్యారు. మండల నోడల్ ఆఫీసర్ యాకయ్య పాఠశాలను సందర్శించారు. మండలంలోని వల్మిడి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

లింగాలఘణపురం: దివ్యాంగుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కళ్లెంలో లక్ష్మారెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధికి రుణాలివ్వాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడంతోపాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని.. ప్రభుత్వం వద్ద ఉన్న ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు బాలయ్య, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్ నాయకులు రవీందర్, సోమరాజు, సోమయ్య, కవిత, ఎల్లయ్య, పరశురాములు, లక్ష్మి, సుశీల, పద్మ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకాన్ని వినియోగించుకోండి

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని గొల్ల కురుమలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొల్ల కురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గొర్రెలను అందిస్తున్నట్లు తెలిపారు. శివయ్య, కొంరయ్య, అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



గొర్రెల పంపిణీలో పాల్గొన్న రాజు

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నారని జెడ్పీటీసీ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండలో ఇటీవల రైతు పంజ భిక్షపతి అనారోగ్యంతో మృతిచెందగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.5లక్షల రైతుబీమా చెక్కును సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు ఉచిత కరెంటు, పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతు మృతిచెందితే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కోసం రైతుబీమా అందిస్తున్నారన్నారు. సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, ఏఓ చంద్రన్‌కుమార్, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

ప్రణాళికతో విద్యాబోధన కొనసాగించాలి

దేవరుప్పుల: నూతన విద్యాసంవత్సరంలో ప్రణాళికబద్ధంగా విద్యాబోధన కొనసాగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఫాదర్ ఫ్రాన్సిస్‌జాన్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో పాఠశాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అధ్యక్షతన విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు ఖాజా, మదన్ మోహన్, మహేష్, మాధవి, అనిత, సరిత, పీఈటీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఫాదర్ ఫ్రాన్సిస్ జాన్

కుల వృత్తులను ప్రోత్సహించాలి



కుమ్మరి వృత్తి శిక్షణ కార్యక్రమంలో భిక్షపతి

జనగామ రూరల్: కులవృత్తులు, కుటీర పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలని రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కుమ్మరి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కుల వృత్తులు చేపట్టడానికి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించాలన్నారు. పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షుడు మడికొండ నర్సింహులు, కన్వీనర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వైఎస్సార్ టీపీ విలీనం కాదు

జనగామ: తెలంగాణలో మహానేత వైఎస్సార్ రాజ్యాన్ని తీసుకువచ్చేందుకు పోరాడుతున్న షర్మిల స్థాపించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్‌లో ఎట్టి పరిస్థితుల్లో విలీనం కాదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరబోయిన సమ్మయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో పొత్తుకోసం మాత్రమే సంప్రదింపులు జరిగాయి తప్ప.. విలీనం కోణం ఏమీ లేదన్నారు. జిల్లాలో మహానేత వైఎస్సార్‌కు వేలాది మంది అభిమానులున్నారని, పార్టీకి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రజల ఆదరణ ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చెన్నూరు వంశీ, బొల్లపల్లి సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

జనగామ: పట్టణంలోని ధర్మకంచ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్స్‌ను స్థానిక కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు, హెచ్‌ఎం స్వర్గం ప్రకాశం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ హరిచంద్ర గుప్త, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు బిర్రు సత్యనారాయణ హాజరై 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ తదితరులు

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి



యూనిఫాంలు అందజేస్తున్న హెచ్‌ఎం

చిల్పూరు: విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తాం.. బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని హెచ్‌ఎం దారం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని బట్టుతండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ భూక్య శాలి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రఘునాథపల్లి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణపురం, లక్ష్మితండా, ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్, పడమటిగూడెం, నిడిగొండలో ఆయన ప్రగతి నివేదన యాత్ర చేపట్టారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మడికంటి మాధవిమధు, చింత సుశిలస్వామి, పయ్యావుల లావణ్యకుమార్, దొరగొల్ల అయిలమ్మ, ఎండీ హయతలి, మల్‌రెడ్డి పద్మ, బిర్రు లక్ష్మిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

అనంతరం నిడిగొండలోఎమ్మెల్యే పల్లె నిద్ర చేశారు. పీఆర్ డీఈలు చంద్రశేఖర్, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ వై కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చయ్య, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, నాయకులు యాదగిరి, సునీత, రమాదేవి, రమ్య బాబురావు, వీరోజి, కృష్ణ, మధు, కమలాకర్, కుమార్ పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటలో సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని రైతు పొలంలోని వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి 15 మంది రైతుల గడ్డివాములు దగ్ధమయ్యాయి. బాధిత రైతు కనకం ప్రశాంత్ తెలిపిన వివరాలు.. గ్రామ సమీపంలోని పొట్టిగుట్ట సమీపాన మధ్యాహ్నం గుర్తు తెలియని రైతు వరికొయ్యలకు నిప్పు పెట్టి వెళ్లాడు. గాలికి మంటలు వ్యాపించడంతో చుట్టు పక్కల పొలాల్లో ఉన్న గడ్డి కట్టలు, గడ్డి వాములకు అంటుకోవడంతో మంటలు లేచాయి. గమనించిన రైతులు ఆర్పేందుకు చేసిన ప్రయత్నాలు వృథా అయ్యాయి. విషయం తెలిసిన సర్పంచ్ కందుల రఘుపతి, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్‌లు వెళ్లి పరిశీలించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

త్వరలో బ్యాంకు సేవలు

తరిగొప్పుల: మండల ప్రజలకు త్వరలోనే డీసీసీ బ్యాంకు సేవలు అందుబాటులో రానున్నాయని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన డీసీసీ బ్యాంకు ఏర్పాటుకు కోసం మండలకేంద్రంలో అబ్దుల్‌నాగారంలోని సొసైటీ భవనాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. అన్ని సౌకర్యాలతో నెల రోజుల్లోగా బ్యాంకు సేవలు అందుతాయని తెలిపారు. ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మేనేజర్ బండి వేణు గోపాల్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ కోటేశ్వర్‌రావు,ఫీల్డ్ ఆఫీసర్ గణేష్, సుంకరి రాజయ్య, వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ భవనాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి